https://vijayamdaily.com
# విజయం
అక్షర సమరానికి నాంది..
పేజీలు : 08
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
మంగళవారం / ఏప్రిల్18 / 2023
https://vijayamdaily.com





## కాంగ్రెస్ గూటికి
# పొంగులేటి
### పొంగులేటిని కలిసిన రాహుల్ టీమ్

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

రాష్ట్రంలో రాజకీయం రసవత్తరంగా మారుతోంది.. రోజురోజుకు ఉత్కంఠను రేపుతోంది.. రాష్ట్ర రాజకీయాలు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చుట్టు తిరుగుతున్నాయనడంలో సందేహమే లేదు.. ఇటీవలే అధికార పార్టీని దిక్కరించి సీఎం కేసీఆర్ పై పోరాటం చేస్తున్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాజకీయ మార్పులు, చేర్పులు ఎటువైపు ఉంటాయనే విషయంపై సర్వత్ర ఉత్కంఠత రేపుతున్నది.. ఆయన ఏ పార్టీలో చేరతారు..ఎన్ని సీట్లు అడుగుతాడు..? ఆయన నిర్ణయం ఎలా ఉండబోతుందని రాష్ట్రవ్యాప్తంగా ఎదురుచూస్తున్న పరిస్థితి కనిపిస్తోంది.. చాలా మంది ఎప్పటికప్పుడు న్యూస్ చూసుకుంటున్నట్లు తెలుస్తోంది. అంతటి ఉత్కంఠతను రేపుతున్న పొంగులేటి రాజకీయం మరో మలుపు తిరిగినట్లు తెలుస్తోంది.. పొంగులేటి ఏ గూటికి చేరుతారా..? అనే ప్రశ్నలకు సమాధానం దొరికే సమయం అసన్నమైనట్లే కనిపిస్తుంది.. ఊహాగానాలకు తెరదింపే పరిస్థితి కనిపిస్తోంది.. ఎందుకంటే కాంగ్రెస్ పార్టీ రంగంలోకి దిగింది.. జనబలం, ధనబలం కల్గిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని తమ గూటిలో చేర్చుకునేందుకు రాహుల్ గాంధీ టీమ్ రంగంలోకి దిగినట్లు ప్రచారం జరుగుతోంది.. ఈ మేరకు ఆరుగురుతో కూడిన టీమ్ సోమవారం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో హైదరాబాద్ లో చర్చలు జరిపినట్లు తెలుస్తోంది.. కొన్ని సీట్లకు డిమాండ్ చేయగా, కొన్ని సీట్లు ఇస్తామని హామినిచ్చినట్లు తెలుస్తోంది.. అసలు అక్కడేం జరిగింది..? ఎంత వరకు నిజం అనే ప్రచారంపై విజయం పత్రిక అందించే ప్రత్యేక కథనం..

- ఆరుగురు సభ్యులతో చర్చలు..?
- ఉమ్మడి జిల్లాలో 8 సీట్లు డిమాండ్
- మూడు అసెంబ్లీ, ఎంపీ స్థానం ఇస్తామన్నట్లు ప్రచారం
- సర్వత్ర చర్చాంశనీయంగా మారిన పొంగులేటి రాజకీయం 2లో..

## జన్మదిన వేడుకలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నా.. మంత్రి పువ్వాడ

- సంబరాలు చేయొద్దని అభిమానులు, కార్యకర్తలు పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు సూచన
- సంబరాలకు బదులు ఇబ్బందుల్లో ఉన్న వారికి సహాయం చేయాలని విజ్ఞప్తి 2లో..



(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

ఖమ్మం జిల్లా లోని చీమలపాడులో జరిగిన అగ్ని ప్రమాద ఘటన మరియు తన తండ్రి శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు అనారోగ్యం పరిస్థితుల దృష్ట్యా ఈనెల 19న తన పుట్టినరోజు సందర్భంగా జన్మదిన వేడుకలకు తాను దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్టు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సోమవారం ఒక ప్రకటన ద్వారా ప్రకటించారు. అభిమానులు, కార్యకర్తలు పార్టీ ప్రజా ప్రతినిధులు,



## ఫలించిన ఎంపీ నామ కృషి

- ఎంపీ నామ చొరవతో ఖమ్మం - కొరివి జాతీయ రహదారి అభివృద్ధికి రూ.124.80 కోట్ల నిధులు మంజూరు
- ఈ మేరకు కేంద్రం ఆదేశాలు
- పెద్దతండా జంక్షన్- పల్లెగూడెం వరకు ఉన్న రోడ్డును 4 లైన్లుగా విస్తరణ, డివైడర్స్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు
- పల్లెగూడెం నుంచి ఎంవీపాలెం వరకు రోడ్డు విస్తరణ
- వెంకటగిరి క్రాస్ రోడ్డు - కోదాడ క్రాస్ రోడ్, ఏదులాపురం క్రాస్ రోడ్డు నుంచి పెద్దతండా జంక్షన్ వరకు 4 లైన్లుగా రోడ్డు విస్తరణ, డివైడర్స్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు 2లో..

## పాలేరు కాంగ్రెస్‌కు
# కంచుకోట

- కందాలకు టిక్కెట్ కన్ఫామ్ లేదు..వార్ వన్ సైడ్
- ప్రతి ఒక్కరు సహాయం చేశా.. పబ్లిసిటీ అవసరం లేదు
- కాంగ్రెస్ గెలుపు కోసం ప్రయత్నం చేస్తా
- నేలకొండపల్లి మండలం జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనంలో టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు 3లో..



# కాంగ్రెస్ గూటికి 'పొంగులేటి'..?

వైఎస్ఆర్ సీపీ పార్టీ ఎంపీగా గెలిచి, తనతో పాటు ముగ్గురు ఎమ్మెల్యేలను గెలిపించుకుని ఖమ్మం జిల్లాలోనే తన సత్తా ఏంటో చూపించిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాజకీయ మార్పుల్లో భాగంగా 2016 మే 3న టీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎంపీగా పనిచేస్తునే అందరి మనసులను గెలుచుకున్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి 2019 పార్లమెంట్ ఎన్నికల్లో స్వంత పార్టీ నుంచే ఎదురుదెబ్బ తగిలింది. ఖమ్మం పార్లమెంట్ సిట్టింగ్ స్థానాన్ని పొంగులేటికి ఇవ్వకుండా టీడీపీ పార్టీ నాయకుడైన నామా నాగేశ్వరరావు ఇవ్వడం, ఆతరువాత రాజకీయ మార్పుల్లో భాగంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి పార్టీలో అవమానాలు ఎదురుకావడం, దీంతో ఒంటరిగా నియోజకవర్గాల్లో పర్యటించడం జరిగింది. అయితే రాజ్యసభ, శాసనమండలిలో అవకాశం ఇస్తారేమోనని అనుకున్నప్పటికి టీఆర్ఎస్ పార్టీ షాక్ ఇచ్చింది.. ఏ విషయంలో కూడా అతనికి అవకాశం ఇవ్వకపోవడంతో అవమానాలను భరించారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు పార్టీని వీడాలని చెప్పనప్పటికి ఓపిక పట్టారు. కానీ..

### – జనవరి 1న ముహుర్తం

పదవులకు నోచుకోక, పరపతికి నోచుకోక అవమానాలను ఎదుర్కోంటున్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జనవరి 1, 2023న స్ట్రాంగ్ నిర్ణయం తీసుకున్నారు. తన నివాసంలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన పొంగులేటి సంచలన ప్రకటన చేశారు. అప్పడప్పుడే అవిష్కృంచబడిన బీఆర్ఎస్ పార్టీని వీడుతున్నట్లు ప్రకటించడంతో రాష్ట్రంలోనే సంచలనంగా మారింది. ఆయనతో పాటు దాదాపు 30శాతం బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పొంగులేటికి అండగా ఉండటంతో బీఆర్ఎస్ పార్టీ ఒక్కసారిగి ఉలిక్కిపడినట్లైంది. ఆ రోజు తీసుకున్న నిర్ణయానికి వెనకడుగు వేయని పొంగులేటి సీఎం కేసీఆర్ పై, మంత్రి కేటీఆర్ పై, బీఆర్ఎస్ పార్టీ పై, ప్రభుత్వంపై ప్రశ్నల వర్షంకురిపిస్తునే ఉన్నాడు. ఇప్పటికే ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 9 నియోజకవర్గాల్లో ఆత్మీయసమ్మేళనాలను ఏర్పాటు చేసిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పార్టీలో చేరకుండానే, జెండా, ఏజెండా లేకుండా ఐదుగురు అభ్యర్థులను ప్రకటించి రాష్ట్ర రాజకీయాలను మరింతగా హీట్ ఎక్కించేలా ప్రకటన చేశారు. అంతే కాకుండా ప్రతి ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్ఎస్ పార్టీపై ఎక్కుపెట్టారు. ఆతరువాత ఏ పార్టీలో చేరతారనే విషయంపై సర్వత్ర ఉత్కంఠనేలకొంది. ఆయన కూడా ప్రభుత్వంలోకి వచ్చే పార్టీలోనే చేరతానని పదేపదే చెప్పుకుంటూ వచ్చారు. ఈ తరుణంలో ఆయన్ను బీఆర్ఎస్ పార్టీ సస్పెండ్ చేసింది. దీంతో రాష్ట్ర రాజకీయాల్లో పెనుమార్పులు వచ్చినట్లైంది. దీంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఆయన అభిమానులందరు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి పొంగులేటికి మద్దతునిచ్చారు.

### – పొంగులేటితో మీట్ అయిన రాహుల్ టీమ్..?

బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెన్షన్ అయిన కొద్ది రోజుల్లోనే కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ రంగంలోకి దిగారు. ఈ మేరకు తన దూతలను జనబలం కల్గిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వద్దకు పంపించారు. దీంతో సోమవారం హైదరాబాద్ కు చేరుకున్న రాహుల్ దూతలు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. ఆయన కొన్ని సీట్లను ప్రతిపాధన చేసినట్లుగా తెలుస్తోంది. ఉమ్మడి జిల్లాలో 8 స్థానాలు, రాష్ట్రం మొత్తంగా 15 స్థానాలు ఇవ్వాలని డిమాండ్ పెట్టినట్లు సమాచారం. ఉమ్మడి ఖమ్మంలో మధిర, భద్రాచలం మినహా మిగిలిన స్థానాలను తనకు కేటాయించాలని, అలాగే హైదరాబాద్ లోని రెండు స్థానాలు, ములుగు జిల్లాలోనే రెండు స్థానాలు, వరంగల్ జిల్లాలోని ఒక స్థానాన్ని తనకు కేటాయించాలని చెప్పినట్లు సమాచారం. అలాగే ఖమ్మం ఎంపీ స్థానంతో పాటు మహబూబాబాద్ ఎంపీ స్థానాన్ని కూడా కేటాయించాలని చెప్పినట్లు తెలుస్తోంది. అయితే ఆయన డిమాండ్ పై చర్చలు జరిపిన రాహుల్ దూతలు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 3 స్థానాలు, ఒక ఎంపీ స్థానాన్ని ఇస్తామని, అది కూడా సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డితో చర్చలు జరిపిన తరువాత నిర్ణయం తెలియజేస్తామని చెప్పినట్లు తెలుస్తోంది. దానికి ఆయన సముఖత వ్యక్తం చేయలేదని, కచ్చితంగా ఇల్లందు, సత్తుపల్లి, పినపాక, అశ్వరావుపేట, ఖమ్మం/పాలేరు టిక్కెట్లను పక్కాగా కేటాయించాలని డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. ఈ టిక్కెట్లపై రేపోమాపో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, కేంద్రమాజీ మంత్రి రేణుకచౌదరితో పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో చర్చలు జరిపిన అనంతరం నిర్ణయం చెబుతామని చెప్పినట్లు తెలుస్తోంది.

### – హాట్ టాఫిక్ గా మారిన రాహుల్ టీమ్ చర్చలు..?

రాహుల్ గాంధీ టీమ్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి క్రిష్ణారావును కలిసి చర్చలు జరిపినట్లుగా మీడియాలో వచ్చిన కథనాలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చాంశనీయంగా మారింది. మీడియాలో వరస కథనాలు రావడంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్రంలో ఉత్కంఠను రేపింది. రాహుల్ గాంధీ టీమ్ తో పొంగులేటి చర్చలు ఫలించాయని కొంతమంది, త్వరలో జాయినింగ్ అని కొంత మంది చెబుతుండటం, కొంత మంది టపాసులు కాల్చడం జరిగింది. అలాగే ఏ గ్రామంలో చూసిన పొంగులేటి గురించి చర్చ పెట్టడంతో బీఆర్ఎస్ పార్టీ, బీజేపీ పార్టీలు కూడా అసక్తిగా చూసినట్లు తెలుస్తోంది. అయితే ఇదంతా ఉత్తదేనని, అసలు రాహుల్ గాంధీ టీమ్ ఎవరు రాలేదని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అనుచరులు కొట్టి పారేస్తున్నారు. మొత్తానికి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ లో చేరుతున్నారనే వార్త రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారిందనే చెప్పాలి. అంతే కాకుండా కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో, పొంగులేటి వర్గీయుల్లో నూతన ఉత్తేజం వచ్చిందని పలువురు చెబుతున్నారు. చూద్దాం రాబోయే రోజుల్లో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో..?

## డబల్ బెడ్ రూం ఇండ్లు పేదల ఆత్మగౌరవానికి ప్రతీక

**మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**

**టేకులపల్లి కేసీఆర్ టవర్స్ డబల్ బెడ్ రూం ఇళ్ల లబ్ధిదారులు 263 మందికి ఇళ్ల పట్టాలను పంపిణీ**



**ఖమ్మం, ఏప్రిల్ 17(విజయంన్యూస్):**
డబల్ బెడ్ రూం ఇండ్లు పేదల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచాయని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. సోమవారం మంత్రి నగరంలోని టేకులపల్లి కేసీఆర్ టవర్స్ డబల్ బెడ్ రూం ఇళ్ల లబ్ధిదారులు 263 మందికి ఇళ్ల పట్టాలను స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మొదటి విడత సుమారు ఒక వేయి మంది లబ్ధిదారులకు పట్టాలు అందజేసినట్లు, రెండో విడత మంజూరు లబ్ధిదారులకు ప్రస్తుతం పట్టాలు అందజేస్తున్నట్లు తెలిపారు. 11 ఎకరాల్లో 1250 ఇండ్లు ఒకేచోట ఒక గేటెడ్ కమ్యూనిటీగా రూపుదిద్దుకున్నాయన్నారు. ఒక్కో ఇంటిపై రూ. 6 లక్షలు వెచ్చించినట్లు, విద్యుత్, అంతర్గత రోడ్లు, త్రాగునీరు, డ్రైయిన్స్ అన్ని రకాల సౌకర్యాలు కల్పించినట్లు ఆయన తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్వాడీ కేంద్రంఖమ్మం నియోజకవర్గంలో రూ. 120 కోట్ల ఖర్చుతో 2 వేలకు పైగా డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలు చేసినట్లు ఆయన అన్నారు. వైఎస్ఆర్ నగర్, మల్లెమడుగు, అల్లిపూర్ లలో ఇంకో 400 ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయన్నారు. ఇండ్ల నిర్మాణ సమయంలో 40 కి పైగా సార్లు పనుల పురోగతిపై తనిఖీలు చేసినట్లు, రోడ్లకు రూ. 4 కోట్లు ఖర్చు చేసినట్లు ఆయన అన్నారు. డబల్ బెడ్ రూం లబ్ధిదారుడి స్వంతమని, వారి ఆస్తిని వారు కాపాడుకోవాలని, ఇది కోల్పోతే మళ్ళీ జన్మలో రాదని, దీనిని దుర్వినియోగం చేయొద్దని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, ఏఎంసి చైర్ పర్సన్ దోరెపల్లి శ్వేత, ఖమ్మం ఆర్డీవో రవీంద్రనాథ్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ శైలజ, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నా:మంత్రి పువ్వాడ.

**మొదటి పేజీ తరువాయి..**
నాయకులు జన్మదిన సంబరాలు చేయొద్దని, సంబరాలకు బదులు స్థానికంగా ఇబ్బందుల్లో ఉన్న ప్రజలకు సహాయం చేయాలని ఈ సందర్భంగా మంత్రి విజ్ఞప్తి చేశారు. చీమలపాడు అగ్ని ప్రమాద ఘటన బాధాకరమని ఈ కారణంగానే తాను జన్మదిన వేడుకలకు దూరంగా ఉంటున్నట్లు మంత్రి చెప్పారు.

### మజిద్ అభివృద్ధికి రూ.12 లక్షలు..

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఖమ్మం నగరంలోని 40వ డివిజన్ శుక్రవారపేటలోని మజీద్- ఏ ఇస్తాబల్ నందు ఏర్పాటు చేసిన కార్యమానికి హాజరైన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ దృష్టికి పలు సమస్యలు తెచ్చారు. ఈ సందర్భంగా మాజిద్ అభివృద్ధి కోసం అవసరం అయిన నిధులు కేటాయించాలని వారు మంత్రి పువ్వాడకు విజ్ఞప్తి చేశారు. తక్షణమే స్పందించిన మంత్రి పువ్వాడ.. మాజిద్ భద్రత కై చుట్టూ ప్రహరీ గోడ నిమిత్తం తన సీడీపీ నుండి రూ.10 లక్షలు, మాజిద్ అభివృద్ధి పలునులకై తన సొంత ఖర్చుల నుండి రూ.2 లక్షలు మొత్తం రూ.12 లక్షలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రకటించిన విధంగా తక్షణమే రూ.2 లక్షలు తన పీఏ రవికిరణ్ చేతుల మీదుగా మజీద్ కమిటీ బాధ్యులు మెహబూబ్ అలీ, సాబీర్, గౌస్ ల కు మంత్రి పువ్వాడ అందజేశారు. పవిత్ర రంజాన్ మాసంలో మాజిద్ ను సందర్శించి, తమ అభ్యర్థనను మన్నించి మాజిద్ అభివృద్ధికి సహకారం అందించిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కి మాజిద్ కమిటి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మేయోర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా, సుడా చైర్మన్ విజయ్ కుమార్, కార్పొరేటర్లు కర్నాటి కృష్ణ, మక్బూల్, దోరేపల్లి శ్వేత, నాయకులు షౌకత్ అలీ, నాయకులు తాజ్ఉద్దీన్, పగడాల నాగరాజు, షంషుద్దీన్, షకీనా, జానిమియ తదితరులు ఉన్నారు.

## ఫలించిన ఎంపీ నామ కృషి

**ఖమ్మం, ఏప్రిల్ 17(విజయం న్యూస్) :**
ఖమ్మం – కురవి జాతీయ రహదారి (యన్హెచ్ 365ఏ) అభివృద్ధికి సంబంధించి ఎంపీ నామ నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో చేసిన కృషి ఫలించింది. ఈ జాతీయ రహదారి మార్గంలో పలు చోట్ల నాలుగు లైన్లుగా రోడ్డు వెడల్పు చేయడం, డివైడర్స్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు సంబంధించి ఎంపీ నామ కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి, లేఖలు అందజేసి, చేసిన కృషి ఫలితంగా వివిధ అభివృద్ధి పనులకు రూ.124.80 కోట్ల నిధులు తాజాగా మంజూరు కావడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది. ఈ విషయమై కేంద్ర జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో పాటు సంబంధిత ఉన్నతాధికారులతో ప్రత్యేకించి, పలుమార్లు సమావేశమై, లేఖలు అందించిన నేపథ్యంలో కేంద్రం ఈ జాతీయ రహదారి అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తూ ఆదేశాలు ఇచ్చిందని నామ నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం – కురవి జాతీయ రహదారిలో పెద్ద తండా జంక్షన్ నుంచి పల్లెగూడెం వరకు ఉన్న రోడ్డును నాలుగు లైన్ల రహదారిగా విస్తరించడంతో పాటు డివైడర్స్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. అలాగే పల్లెగూడెం నుంచి ఎం. వెంకటాయపాలెం వరకు ఉన్న రోడ్డును కూడా విస్త రించేందుకు,బ్లాక్ స్పాట్స్ వద్ద రోడ్డు భద్రతా చర్యలు తీసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతి, నిధులు మంజూరు చేసిందని నామ పేర్కొన్నారు. మొదటి ప్యాకేజీ అభివృద్ధి పనులకు గాను కేంద్ర ప్రభుత్వం రూ. 57.52 కోట్లకు పరిపాలన పరమైన మంజూరు ఇస్తూ ఆదేశాలు జారీ చేసిందన్నారు. అలాగే ఇదే జాతీయ రహదారికి సంబంధించి మరో రెండు చోట్ల ప్రతిపాదించిన పనులకు కూడా కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చి, పరిపాలన పరమైన మంజూరుకు ఆదేశాలు ఇచ్చిందని నామ చెప్పారు. ఈ జాతీయ రహదారికి సంబంధించి రెండో ప్యాకేజీ లో వెంకటగిరి క్రాస్ రోడ్డు నుంచి కోదాడ క్రాస్ రోడ్డు వరకు, ఏదులాపురం జంక్షన్ నుంచి పెద్ద తండా జంక్షన్ వరకు ఉన్న రహదారిని నాలుగు లైన్ల రోడ్డుగా విస్తరించడంతో పాటు డివైడర్స్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసేందుకు అనుమతినిస్తూ రూ.67.28 కోట్ల నిధులు మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ చేసిందని నామ నాగేశ్వరరావు వెల్లడించారు. ఇదే క్రమంలో రోడ్డు భద్రతకు సంబంధించి ( బ్లాక్ స్పాట్స్) కూడా భద్రతా పరమైన చర్యలు తీసుకునేందుకు కూడా నిధులు మంజూరయ్యాయని నామ పేర్కొన్నారు. స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు ప్రతిపాదిత అభివృద్ది పనులు గురించి పలుమార్లు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో పాటు సంబంధిత జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ అధికారులతో ప్రత్యేకించి, సమావేశమై అందజేసిన లేఖలు, చేసిన వినతి, కృషి మేరకు కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిత అభివృద్ధి పనులకు అనుమతితో పాటు నిధులు మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ చేసిందని నామ స్పష్టం చేశారు. ఈ నిధులతో చేపట్టే పనులు వల్ల ఆయా గ్రామాలు, ప్రాంతాలు ఎంతో అభివృద్దిని సాధించడంతో పాటు ప్రజలు ఆర్థికంగా అభివృద్దిని సాధిస్తారని నామ పేర్కొన్నారు. రవాణా పరంగా కూడా ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని నామ అన్నారు. బ్లాక్ స్పాట్స్ వద్ద చేపట్టే అభివృద్ధి పనుల వల్ల ప్రమాదాలు జరగకుండా ప్రజలకు మరింత భద్రత ఉంటుందని నామ పేర్కొన్నారు.

# పాలేరు కాంగ్రెస్‌కు కంచుకోట

(నేలకొండపల్లి-విజయం న్యూస్)



పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ కు కంచుకోట అని, రాబోయే ఎన్నికల్లో కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు జోస్యం చెప్పారు. నేలకొండపల్లి మండలం జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనంలో టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ  వార్ వన్ సైడే అని ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతున్నారు.కందాల ఉపేందర్ రెడ్డి కి టిక్కెట్ రాదు. వార్ వన్ సైడ్ అని చెబుతున్నాడు,  ఆయన ఏ పార్టీ నుంచి గెలిచారో ఆ పార్టీ కి వార్ వన్ సైడ్ అని అర్థం. మా కుటుంబం కమ్యూనిస్టు పార్టీ అయినప్పటికీ నేను ఆ పార్టీ సభ్యుడ్ని కాదు.అవసరం ఉందని నా దెగ్గరకు ఎవరు వచ్చినా వారికి నాకు ఉన్నదాంట్లో హాయం చేశా కానీ ఏ నాడు పబ్లిసిటీ కోరుకోలేదు.ప్రజా ప్రతినిధులకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రభుత్వానికి తెలియజేయడానికే ఓడిపోతామని తెలిసినా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేశా.అధికార బిఆర్ఎస్ నాయకులు నన్ను బెదిరించినా, ప్రలోభాలకు గురి చేసినా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసి 90 ఓట్లున్న కాంగ్రెస్ పార్టీ 242 సాధించి నైతిక విజయం సాధించాం...హాత్ సే హాత్ జోడో యాత్ర తో ప్రతి ఇంటికి కాంగ్రెస్ పార్టీని తీచుకు పోతామని తెలిపారు.

**- పాలేరు నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నేనే పోటీ చేస్తా**

పాలేరు నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నేనే పోటీ చేస్తానని, కచ్చితంగా గెలిచి తీరుతానని రాయల నాగేశ్వరరావు స్పష్టం చేశారు.ఏ గ్రామానికి వెళ్లినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపా అసంతృప్తిగా ఉన్నారు.అధికార బిఆర్ఎస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఓ ఒక్క హామీ నెరవేర్చలేదు.. ప్రజల్లో ఉన్న అసంతృప్తిని గ్రహించిన బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తుంది. ఎవరెన్ని మాట్లాడినా అదిరే, బెదిరే సమస్యే లేదు.వార్ వన్ సైడ్ అంటే మళ్లీ కాంగ్రెస్ సైడే పాలేరు అని అర్థం .కమ్యూనిస్టులు గెలిచింది పాలేరులో రెండు సార్లే. అవసరార్థం ఎమ్మెల్యే దగ్గరకు వెళ్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు కూడా చేతి గుర్తుకె ఓటేస్తారు... నేను పుట్టింది నేలకొండపల్లి మండలం లోనే, నేను ఈ ప్రాంతంలో ఉండే వ్యాపారాలు నిర్వహిస్తున్నాను..ఎవరో వచ్చి నేను లోకల్ అంటుంటే నవ్వొస్తుందన్నారు. మంచి ఉద్దేశ్యంతోనే ప్రజారాజ్యం నుండి పోటీ చేశా.ఉపేందర్రెడ్డి సీటు తెచ్చుకుంటే నా శక్తి వంచన లేకుండా కృషి చేశా...ఎక్కడా కూడా ఎవరి ద్వారా లబ్ది పోందాలను కోలేదు. బలం లేని చోట ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేశా... నా పోటీ అధికార పార్టీ కి కనువిప్పు కలిగించాలనే చివరి నిమిషం వరకు పోరాడి మన సత్తా చూపెట్టాం... ప్రభుత్వ వ్యతిరేకత స్పష్టంగా కనిపించింది... నైతికంగా గెలిచాం.పాలేరులో ఇప్పటికే 60 గ్రామపంచాయతీ లలో హాథ్ సే హాత్ జోడో నిర్వహించా. అనేక కార్యక్రమాలతో అధినేతల దృష్టి లో నేనున్నాని అన్నారు.

**కాంగ్రెస్ శ్రేణులతో పాటు అందరి మద్దతు నాకు కావాలి..**

**పాలేరులో నేను తప్పకుండా పోటీ చేస్తా..**

ఆత్మీయ సమ్మేళనాలు పెడితేనే, ఓట్లు వేస్తారనుకుంటే పొరపాటు... అయినా బిఆరెస్ అంచనాలు తప్పుతున్నాయి... ప్రజలు సమావేశాలకు వచ్చేట్టు లేదు..

ఎం పనులు చేశారని ఆత్మీయ సమ్మేళనాలు పెడుతున్నారు... ఎవరొచ్చినా మేము బెదిరేది లేదు...

భవిష్యత్ అంతా కాంగ్రెస్ దే...

వ్యాపారాలు ఉండటం తో నాకు అన్ని పార్టీల నాయకుల తో సంబంధాలు ఉన్నాయి..

ఆనాడు పార్లమెంట్  టిక్కెట్ ను సున్నితంగా తిరస్కరించా..

అధికార పార్టీకి కనువిప్పు కలగడానికే ఎమ్మెల్సీ గా పోటీ చేశా..

ప్రయత్నంలో లోపం లేకుండా ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచేందుకు కృషి చేశాం..

ఎమ్మెల్సీ ఎన్నికల్లో నన్ను అనేక బెదిరింపులు, ప్రలోభాలకు గురి చేశారు..

ప్రభుత్వ వ్యతిరేక ఓట్లన్నీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నాకు వేశారు..

నేను చేసిన సేవలు గుర్తించి నాకు టీపీసీసీ మెంబర్ ఇచ్చారు..

కాంగ్రెస్ పార్టీ చేసే ప్రతి కార్యక్రమంలో ముందుండి నడిపించాలి..

100 గ్రామ పంచాయితీల్లో హత్ సే హాత్ జోడో యాత్ర చేస్తా..

భట్టి విక్రమార్క దృష్టిలో నేనే ఉన్న..

ఖచ్చితంగా పాలేరు నుంచి నేనే పోటీ చేస్తా..

మీరందరూ నాకు సహకరించండి..



# నిత్యశ్రామికుడు మట్టూరి

**ఆయన లేని లోటును తీర్చలేనిది**

**సంతాప సభలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్**

**వైరా, ఏప్రిల్ 14 (విజయం న్యూస్)**

వైరా మండలంలోని కె జి సిరిపురం గ్రామ మాజీ సర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టూరి వీరయ్య  లేని లోటు పార్టీ తీర్చలేనిదని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరయ్య దంపతులు రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడమే మా చివరి కోరిక అని చెబుతుంటే మా రోమాలు నొక్కపొడుస్తుండేవి అని అన్నారు. ఆయన కల నెరవేరే సమయం వస్తుందని, రాబోయే ఎన్నికల్లో కచ్చితంగా రాహుల్ గాంధీని ప్రధాని చేయడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు  దాసరి దానియేలు,రాష్ట్ర యస్ సి సెల్ కన్వీనర్ దర్జి చెన్నారావు ,పీసీసీ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, డాక్టర్ రామచంద్ర నాయక్, పెంద్ర అంజయ్య ,ఫణితి శ్రీనివాస్, దొడ్డా పుల్లయ్య, పెద్దులు, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరావు ,చప్పిడి వెంకటేశ్వర్లు తదితర నాయకులు పాల్గొన్నారు.

# కంటిచూపు బాగుంటేనే అన్ని చేయగలం



**దృష్టి లోపాన్ని సరిచేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నం**

**23వ డివిజన్‌లోని  ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి పువ్వాడ**

**ఖమ్మం, ఏప్రిల్ 17(విజయం న్యూస్):**

కంటి చూపు బాగుంటేనే మనం ఏ పని అయిన, ఏ పనికైనా చేసుకోగలుగుతామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. దృష్టి లోపాన్ని సరిచేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా నగరంలో 23వ డివిజన్ లోని శాంతి నగర్ మున్సిపల్ కమ్యూనిటీ హాల్ నందు ఏర్పాటు చేసిన శిబిరాన్ని మంత్రి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మారిన జీవన విధానం, వివిధ రకాల పని ఒత్తిళ్ల వల్ల కంటి సమస్యల పై దృష్టి పెట్టాలని, అవగాహన లోపం వల్ల ఎక్కువ మంది దృష్టి లోపానికి గురవుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్క వ్యక్తి కంటి సమస్యతో బాధ పడకూడదని కంటి వెలుగు పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. కంటి వెలుగు ఒక మంచి ప్రజా ప్రయోజిత కార్యక్రమం అని ఆయన అన్నారు. ఇలాంటి కార్యక్రమాన్ని ఢిల్లీలో ప్రారంభిస్తామని సాక్షాత్తు ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కితాబునిచ్చారని, కంటి వెలుగు మొదటి విడతలో 1 కోటి 50 లక్షల మందికి స్క్రీనింగ్ చేసి 50 లక్షల మందికి కంటి అద్దాలు పంపిణీ చేసామని గుర్తు చేశారు. కంటి వెలుగు శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగించుకావాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, కార్పొరేటర్ మక్బూల్, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, వైద్యాధికారి డా. ఎవాంజలిన్, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# మదర్ తెరిసా హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

**తల్లాడ ఏప్రిల్ 17 (విజయం న్యూస్)**

మదర్ తెరిసా హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ చలివేంద్రాన్ని మాజీ సర్పంచ్ నేరెళ్ల విశ్వనాథం చేతుల మీదుగా



ప్రారంభించారు.మానవసేవయే మాధవసేవ అనే నినాదంతో ముందుకు వెళుతున్న మదర్ తెరిసా హెల్పింగ్ హాండ్స్ తల్లాడ వారు ఎండాకాలం ఉద్దేశించి ప్రజల సౌకర్యార్థం తల్లాడ రింగ్ రోడ్ సెంటర్లో గల సరికొండ పాండురాజు కాంప్లెక్స్ నందు వి.ఎస్ జ్యువెలర్స్ యాజమాన్యం మదర్ తెరిసా హెల్పింగ్ హాండ్స్ వారి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి తల్లాడ మండల టిఆర్ఎస్ నాయకులు అంబేద్కర్, తల్లాడ మండల కమిటీ సభ్యులు మదర్ తెరిసా హెల్పింగ్ హాండ్స్ సభ్యులు హాజరయ్యారు.

# కంటి వెలుగును ప్రారంభించిన ఎంపీపీ దొడ్డ, సర్పంచ్

**తల్లాడ ఏప్రిల్ 17 (విజయం న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని మండల పరిధిలోని కేశపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం గ్రామ సర్పంచ్ వనిగండ్ల అలేఖ్య అశోక్ అధ్యక్షతన చేపట్టారు ఈ కార్యక్రమానికి ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు



హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ప్రజల కోసం సంక్షేమ అభివృద్ధి కోసం ఎన్నో పథకాలను రూపొందించి విజయవంతంగా అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రావురి ఇజ్రాయిల్, వార్డు సభ్యులు చిన్నంశెట్టిపద్మ, సాదం నాగమణి, గ్రామపంచాయతీ కార్యదర్శి సైదులు, ఆశ వర్కర్, అంగన్వాడి టీచర్, గ్రామ దీపిక, గ్రామ పెద్దలు గుంటుపల్లి అప్పారావు, చావా శేషగిరిరావు, సాదం రాఘవులు, వనిగండ్ల గోపాలరావు, పంచాయతీ విజయలక్ష్మి, దేవదానం తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో సీసీ రోడ్లను ప్రారంభించిన మంత్రి పువ్వాడ

**ఖమ్మం ఏప్రిల్ 17(విజయం న్యూస్):**

నగరంలోని 10వ డివిజన్ నందు సుడా నిధులు రూ. 20 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్లను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సోమవారం ప్రారంభించారు. అనంతరం నూతనంగా నిర్మించిన చైతన్య నగర్ ఆర్చ్ ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఖమ్మం నగరంలో అవసరమైన మేర అన్ని రోడ్లను సిసిలు గా మార్చగలిగామని అన్నారు. ఇప్పటి వరకు కార్పోరేషన్ పరిధిలో రూ.12 కోట్ల సుడా నిధులతో 173 రోడ్లు వేశామని ఆయన తెలిపారు. ప్రజా అవసరాల మేరకు కార్పోరేషన్ పరిధిలో ఇంకా అవసరం అయిన చోట మరిన్ని రోడ్లు, డ్రెయిన్లు వేస్తామని, ముఖ్యంగా ముందుగా డ్రైన్స్ పై ప్రత్యేక దృష్టి సారించామని మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, కార్పొరేటర్ చావా మాధురి నారాయణరావు, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మున్సిపల్ డిఇ రంగారావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించండి

**- అధికారులకు సూచించిన కలెక్టర్**

**ఖమ్మం ఏప్రిల్ 17(విజయం న్యూస్):**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పరిష్కార మార్గం చూపాలని అదనపు కలెక్టర్లు స్నేహలత మొగిలి, ఎన్.మధుసూదన్ అధికారులకు సూచించారు. సోమవారం ఐడిఓసి సమావేశ మందిరం "గ్రీవెన్స్ డే"లో అర్జీదారుల నుండి పలు సమస్యలపై దరఖాస్తులను స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు తగు చర్య నిమిత్తం ఎండార్స్ చేశారు. చింతకాని మండలం కొదుమూరు గ్రామంకు చెందిన శ్రీరామ రమాదేవి, భర్త (లేటు) శ్రీనాథ్ 26 జూన్ 2021న కరోనాతో మరణించినారని ప్రభుత్వం నుండి అందే ఆర్ధిక సహాయం అందించగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలకై జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారికి సూచించడమైనది. ఖమ్మం నగరం వికలాంగుల కాలనీకి చెందిన దుంగ యల్లమ్మ తన కోడలు కరోనా తో చనిపోయినదని, కొడుకు మతిస్థిమితం కోల్పోయినాడని వారి ఇద్దరు చిన్నారుల ఆలనాపాలన తానే చూసుకోవడం జరుగుతుందని ప్రభుత్వం నుండి పిల్లలకు ఆర్ధిక సహాయం అందించగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యకై జిల్లా సంక్షేమ శాఖ అధికారికి సూచించారు. కల్లూరు మండలం యర్రబంజర గ్రామంకు చెందిన గుగులోతు రాములు తనకు గోకవరం రెవెన్యూ గ్రామంలోఖాతానెం. 738లో సర్వేనెం.61/అ/1/2, 64/1/ర%ఖ%/1/1, 69/ఇ లో య?4%--%00ల భూమికి వేరొకరికి పాస్‌బుక్ ఇవ్వడం జరిగినదని ఇట్టి విషయంలో తనకు న్యాయం చేయగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలన చేసి తగు చర్యకై ధరణి సెక్షన్ అధికారికి సూచించినారు. బోనకల్ మండలం రాపల్లి గ్రామంకు చెందిన మన్నెపల్లి సత్యనారాయణ తనకు రాపల్లి గ్రామ రెవెన్యూ నందు సర్వేనెం.234అ1/2 100లో పట్టాభూమి వారసత్వంగా వచ్చిన మెట్ట భూమి కలదని అట్టి భూమి ప్రభుత్వ భూమిగా నమోదు కావడం జరిగినదని సరిచేసి తనకు న్యాయం చేయగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలన చేసి తగు చర్యలకై సూచించినారు. మహ్మదాపురం గ్రామంకు చెందిన గ్రామస్తులు తమ గ్రామంలో సుబ్లేడు క్రాస్ రోడ్ వద్ద వరంగల్ హైవే దారివద్ద సుబ్లేడు డాంబర్ రోడ్డుకు ఆనుకొని ఒక మీటరు వదిలి బండపట్ల శ్రీను అనే అతను రేకుల షెడ్ నిర్మించి బెల్టుషాపు, హెూటల్ నిర్వహించుచున్నాడని అచ్చట పార్కింగ్ చేసే వాహనాల వల్ల అనేక ప్రమాదల సంభవిస్తున్నాయని అట్టి షాపును తొలగింప చేసి ప్రమాదాల నివారణకు చర్యలు



తీసుకోగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలన చేసి తగు చర్యలు చేపట్టాల్సిందిగా రహదారులు భవనాల శాఖ ఎగ్జిక్యూటీవ్ ఇంజీనీరుకు సూచించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా పాల ఉత్పత్తిదారుల అసోసియేషన్ వినియోగదారులు విజయ డ్కెరీలో నాలుగ సంవత్సరాల నుండి పాడిరైతులకు నగదు ప్రోత్సాహకం బకాయిలు కలవని, విజయ డెయిరీని నిర్వీర్యం చేయాలని ప్రయత్నిస్తున్నారని అట్టి వారిపై చర్యలు తీసుకోగలరని సమర్పించిన దరఖాస్తును విచారణ చేసి తగు చర్యలకై ఖమ్మం రెవెన్యూ డివిజనల్ అధికారికి సూచించారు."గ్రీవెన్స్ డే"లో శిక్షణ అసిస్టెంట్ కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లా రెవెన్యూ అధికారి అర్.శిరీష, ఆర్.డి.ఓ రవీంద్రనాద్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ ఇంటర్, పదోతరగతి పరీక్షల నిర్వాహణకు ఏర్పాట్లు చేయండి

**- అదనపు కలెక్టర్ ఎన్.మదుసూదన్**

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**



జిల్లాలో ఓపెన్ ఇంటర్, పదో తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్ అన్నారు. సోమవారం ఐడిఓసి అదనపు కలెక్టర్ చాంబర్‌లో అధికారులతో అదనపు కలెక్టర్ ఓపెన్ ఇంటర్, పదో తరగతి పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్ధేశించిన షెడ్యూలు ప్రకారం పరీక్షలు నిర్వహించుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో 25 ఏప్రిల్ నుండి 04 మే 2023 వరకు ఓపెన్ ఇంటర్, పదో తరగతి పరీక్షలు జరగనున్నట్లు ఆయన తెలిపారు. ఓపెన్ ఇంటర్‌కు సంబంధించి 1278 మంది, పదవ తరగతి పరీక్షలకు ,810 మొత్తం 2095 మంది బాల, బాలికలు పరీక్షలు రాయనున్నట్లు, వీటి నిర్వహణకు 14 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఉ. 9.00 నుండి మ.12.00 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని, విద్యార్థులు ఒక గంట ముందుగా పరీక్షా కేంద్రానికి హాజరుకావాలని ఆయన సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో అవసరమైన మౌళిక వసతులు ఏర్పాట్లు చేయాలని, వేసవి దృష్టా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రతి కేంద్రం వద్ద వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని, ఓ.అర్.ఎస్. ప్యాకెట్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు అందుబాటులో ఉంచాలని ఆయన తెలిపారు. జిల్లాలో పరీక్ష ప్రశ్నపత్రాలను నిల్వచేయుటకు పోలీస్ స్టేషన్లలో తగిన ఏర్పాట్లు చేయాలని, పటిష్ట బందోబస్తు చేపట్టాలని ఆయన అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. సెంటర్లలో మాస్ కాపీయింగ్, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. మొబ్కెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్షా కేంద్రంలోకి అనుమతి లేదని ఆయన అన్నారు. ఫ్లైయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేసి పరీక్ష జరుగుతున్న తీరుపై నిఘా వుంచాలని, 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్షా కేంద్రాల పరిసరాల్లో జిరాక్స్ సెంటర్లు మూసివేయించాలని ఆయన అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద మంచి నీరు, ఫ్యాన్లు, ల్కెట్లు సరిఅయిన విధంగా వుండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. పరీక్ష నిర్వహణ అనంతరం సమాధాన పత్రాలను పోస్టల్ ద్వారా తరలించే ప్రక్రియ సజావుగా చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో విద్యాశాఖ సహాయ సంచాలకులు ఎం.వి.చారీ, డి.సి.టి.ఓ ఎస్ఎస్ ఎం.పాపారావు, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. మాలతి, పోలీసు శాఖ , పోస్టల్ శాఖ, విద్యుత్ శాఖ, ఆర్.టి.సి, అధికారులు పాల్గొన్నారు.

# ఏన్కూర్ మండలంలో ఐదు కరోనా కేసులు

**ఏన్కూర్ ,ఏప్రిల్ 17 (విజయం న్యూస్ )**


ఏన్కూర్ మండలంలో ఐదు కరోనా కేసులు నమోదయ్యాయి .వారం రోజుల వ్యవధిలో ఈ కేసులు నమోదయ్యాయి .జన్నారం బి .ఎన్ తండా, ఇమామ్ నగర్, బి. ఆర్ పురం గ్రామాల్లో ఐదుగురికి కరోనా సోకినట్లు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు తెలిపారు .ప్రతి ఒక్కరూ మాస్క్ తప్పనిసరిగా ధరించాలని జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు కోరుతున్నారు. గుంపులుగా ఉండరాదని సూచించారు .కరోనా సోకినవాళ్లు ఐసోలేషన్లో ఉండాలని పిల్లలకు దూరంగా ఉండాలని డాక్టర్ రాములు నాయక్ కోరారు.

# కాంగ్రెస్ గూటికి కోరం..!

- రాహుల్ టీంతో మాజీ ఎంపీ శ్రీనివాస్ రెడ్డి మంతనాలు
- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రెండు మినహా మిగతా సీట్లకు గ్రీన్ సిగ్నల్
- రెండు రోజుల్లో అధికారికంగా ప్రకటించనున్న పొంగిలేటి టీం
- కాంగ్రెస్ కు కంచుకోటగా మారనున్న ఉమ్మడి జిల్లా
- ఇద్దరు అభ్యర్థులను అధిష్టానం ముందు ప్రకటించినట్లు సమాచారం
- శ్రీనివాస్ రెడ్డి టీం అనుచరులు, కాంగ్రెస్ కార్యకర్తల్లో వెల్లివిరిస్తున్న ఆనందం

**తమ్మిశెట్టి ఇల్లందు- (విజయం న్యూస్)**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రాజకీయం వేడెక్కుతుంది. రోజుకు ఒక విధంగా రాజకీయాలు మలుపు తిరుగుతున్నాయి. తాజాగా పొంగిలేటి టీం కాంగ్రెస్ కి వెళ్తున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది. ఈ మేరకు రాహుల్ టీం తో శ్రీనివాసరెడ్డి చర్చలు చరిపినట్లు పక్క సమాచారం. శ్రీనివాస్ రెడ్డి టీమ్ తో పాటు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బలమైన క్యాడర్ ఉన్న మాజీ



ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య శ్రీనివాస్ రెడ్డి వెంట నడుస్తున్నాడు. కాంగ్రెస్ గుడికి చేరితే కోరం కనకయ్య గెలుపు నల్లేరు మీద నడకే.

... కోరం కనకయ్య ఈ పేరు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో హాట్ టాపిక్ గా మారింది జడ్పీ చైర్మన్గా ఉంటూ బి ఆర్ ఎస్ పై తిరుగుబావుట ఎగరవేశాడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రజా ప్రతినిధిగా ఉండి తిరుగుబాటు చేసిన వేక వ్యక్తిగా ముద్రపడ్డాడు అదేవిధంగా కుండబద్దలు కొట్టినట్టు శ్రీనివాసరెడ్డి వైపు నాపైనమని చెప్పకనే చెప్పాడు

### - బలమైన క్యాడర్ ఉన్న నాయకుడు

ఇల్లందు నియోజకవర్గంలో బలమైన క్యాడర్ నాయకుడిగా కోరం కనకయ్య ముద్రపడ్డాడు. గతంలో ఒక పర్యాయం ఎమ్మెల్యేగా పనిచేసిన విషయం తెలిసిందే. ఆది నుంచి ఇల్లందు నియోజకవర్గ వ్యాప్తంగా మంచి గుర్తింపు ఉన్న నాయకుడిగా చాలా మనీ అవుతున్నాడు. ఆయన కాంగ్రెస్ వైపు మొగ్గుచూపితే విజయం ఏకపక్షమేనని మొన్నటి వరకు చర్చ జరిగేది. ప్రస్తుతం కాంగ్రెస్ వైపు చర్చలు సఫలీకృతం అవుతున్న నేపథ్యంలో ఆయన అనుచరులు అభిమానులు సంబరం చేసుకుంటున్నారు.

### - ఉమ్మడి ఖమ్మం సింహం పొంగిలేటి

.. మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వైపు రాష్ట్రమంతా చూస్తుంది. ఆయన ఎటువైపు అడుగులేస్తే ఆయా పార్టీలు బలపడతాయని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఖమ్మం ఎంపీగా పనిచేసిన పొంగిలేటి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆ తర్వాత సార్వత్రిక ఎన్నికల్లో బి ఆర్ ఎస్ మొండి చేసి చూపింది. నాలుగున్నర ఏళ్లపాటు మౌనంగా ఉన్నప్పటికీ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రజలతో మమేకమైతున్నాడు. ఆపద వచ్చిన కార్యకర్తలను అక్కున చేర్చుకుని ఓదారుస్తున్నాడు. సహాయాన్ని అందిస్తూ ఉచితంగా వైద్య చికిత్సలు అందజేస్తున్నారు. గత నాలుగున్నర ఏళ్లలో ఊహించిన అభిమానులు అనుచరులు పెరిగిపోయారు. శీనన్న ఇటువైపు ఉంటే ఉమ్మడి ఖమ్మం జిల్లా అంత అటువైపునని స్పష్టం చేస్తున్నారు. ఈ విషయం రాష్ట్ర రాజకీయ పార్టీలు అన్నిటికీ తెలుసు. బిజెపి, కాంగ్రెస్ కొట్టుమిట్టాడుతున్న నేపథ్యంలో రాహుల్ టీం సమావేశమయ్యారు. స్పష్టమైన అభిప్రాయానికి వచ్చినట్లు సమాచారం. రెండు సీట్లు మినహా మిగతా వాటికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలుస్తుంది. అదేవిధంగా రాజకీయ పెత్తనం ఉండొద్దని స్పష్టం చేసినట్లు పుకార్లు షికారు చేస్తున్నాయి.

### - ముందే ప్రకటించిన ఇద్దరు ఎవరు..?

అధిష్టానం ముందు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇద్దరు పేర్లు ముందే ప్రకటించినట్లు తెలుస్తుంది.ఆ ఇద్దరు ఎవరు అనేది ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చర్చ జరుగుతుంది. ఇటీవల జరిగిన ఇంటర్వ్యూలలో ఇద్దరు పేర్లు మాత్రమే ప్రకటించనని స్పష్టం చేశాడు. మిగతా వారి పేర్లను త్వరలోనే చెబుతానని అధిష్టానం చెప్పినట్టు తెలుస్తుంది. ఆ ఇద్దరు ఎవరు అనేది ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వైరల్ అవుతుంది విశ్వాసనీయ సమాచారం. మేరకు ఇల్లందు కోరం కనకయ్య, పినపాక పాయం వెంకటేశ్వర్లు పేర్లను అధిష్టానం ముందు పెట్టినట్లు చర్చ జరుగుతుంది. ఏది ఏమైనాప్పటికీ పొంగిలేటి వెళ్తే అటువైపే ఉమ్మడి జిల్లా ప్రజలు మొగ్గుచూపుతారు. అనేది నగ్న సత్యం. పొంగిలేటి అభిమానులు, ఆయన టీం అనుచరులు, కాంగ్రెస్ కార్యకర్తల్లో ఆనందం వెల్లి విరుస్తుంది.

# మహిళలకు భరోసా ఉమెన్స్ హెల్ప్ డెస్క్ పోలీస్ కమిషనర్

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

మహిళకు భరోసా కల్పించేందుకు ఉమెన్స్ హెల్ప్ డెస్క్ మరింత దోహదపడుతుందని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ తెలిపారు. అన్ని పోలీసు స్టేషన్లలో మహిళలు స్వేచ్ఛగా నిర్భయంగా స్నేహపూర్వకంగా చేరుకోగలిగేలా చేయడంపై దృష్టి పెట్టిన పోలీస్ శాఖ ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో అన్ని పోలీస్ స్టేషన్లలో మహిళ సహాయ కేంద్రాలకు ఏర్పాటుకు శ్రీకారం చుట్టి అమలు చేస్తుంది. అందులో భాగంగా ఈరోజు పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉమెన్స్ హెల్ప్ డెస్క్ ను పోలీస్ కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ...పోలీసులంటే అపోహలు పోగొట్టి ప్రతి పోలీస్ స్టేషన్లో మహిళ సిబ్బందితో కూడిన మహిళా హెల్ప్ డెస్క్ల ఏర్పాటుకు చేసి మహిళల పట్ల సున్నితంగా ఉండటానికి, స్నేహపూర్వకంగా ఎలా వ్యవహరించాలో కిందిస్థాయి సిబ్బందికి ఇచ్చిన శిక్షణలో






నిర్దేశించామని అన్నారు. మహిళలను గౌరవంగా సంబోధించే వాతావరణం కల్పిస్తూ .. తద్వారా మహిళలు తమ సమస్యను నిర్భయంగా చెప్పడానికి, న్యాయ సహాయం, కౌన్సెలింగ్, ఆశ్రయం, పునరావాసం సులభతరం చేయడానికి జిల్లా వ్యాప్తంగా 26 పోలీస్ స్టేషన్లలో వీటిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బాధితులకు అండగా నిలిచి...అవసరమైన అన్ని సేవలు అందిస్తునమన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపిఎస్ అధికారి అవినాష్ కుమార్ , ఏవో అక్తరునీసాబేగం , సిఐ తుమ్మ గోపి, భరోసా కేంద్రం కో-ఆర్డినేటర్ రాజకుమారి పాల్గొన్నారు.

### - బాధితుల సమస్యలను గుర్తించి పరిష్కరించాలి

బాధితుల ఫిర్యాదులోని వాస్తవ పరిస్థితులకు పరిశీలించి త్వరితగతిన సమస్య పరిష్కారానికి కృషి చేయాలని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రివేన్స్ కార్యక్రమంలో సోమవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగింది. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాధితుల ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించిన పోలీస్ కమిషనర్ సమస్య గల కారణాలు నేరుగా అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదుపై క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఫిర్యాదులో అధికంగా భూ వివాదాలు, కుటుంబ , వ్యక్తిగత సమస్యలతో పాటు ఆర్థిక లావాదేవీలపై వచ్చిన ఫిర్యాదులపై చట్టపరమైన చర్యలు తీసుకొవాలని సంబంధిత పోలీస్ అధికారులకు సూచించారు.